విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 03, డిసెంబర్ 2022

వసతి దీవెన నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం వసతి దీవెన నిధులు మంజూరు చేయాల్సి ఉన్నప్పటికీ కేవలం నామమాత్రంగా విద్య దీవెన నిధులు మాత్రం ముఖ్యమంత్రి విడుదల చేశారని ఎస్ఎఫ్ యుఐ రాష్ట్ర నాయకులు రేగాటి శివకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 20 వేల రూపాయల వసతి దీవెన కింద అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరానికి మాత్రమే మంజూరు చేసిందని, మిగిలిన మూడు సంవత్సరాల సంబంధించి విద్యార్థులకి రావలసిన డబ్బులు పెండింగ్లో ఉన్నాయన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామన్నారు.

సీపీఐ బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని అధికారులు పరిష్కరించేలా సీపీఐ నాయకులు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఆపార్టీ నగర సమితి సమావేశం శుక్రవారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నిర్వహించారు. నగర కార్యవర్గ సభ్యుడు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో పేద మధ్య తరగతి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాల్సిన బాధ్యత సీపీఐ శ్రేణులపై ఉందన్నారు.ప్రజా ప్రతినిధులు మాత్రమే ప్రజా సేవకులు కారని ఎర్ర జెండా పట్టిన ప్రతి సైనికుడు ప్రజా సేవకుడేనన్నారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన పోరాడే వారే నిజమైన నాయకులని సీపీఐ శ్రేణులకు ఆ సత్తా వుందన్నారు.డివిజన్ స్థాయిలో మౌళిక సదుపాయాల కల్పనకు

అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రజోపకరమైన కార్యక్రమాలు చేపట్టినప్పుడే సరైన గుర్తింపు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య,నగర కార్యదర్శి శ్రీరాములు,సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపిర, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్లు చిత్రచేడు రామాంజినేయులు, బంగారు బాష, ఎఐటీయుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: స్టాండప్ ఇండియా పథకంలో భాగంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రుణాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రుణాల మంజూరు కోసం అవగాహన సదస్సును నిర్వహించారు. సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టాండ్ అఫ్ ఇండియా పథకంలో భాగంగా పారిశ్రామిక వేతలకు వివిధ బ్యాంకుల ద్వారా రుణ సదుపా యాలను ప్రభుత్వం కల్పిస్తుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా నూతన స్వయం ఉపాధి పథకాలకు, సూక్ష్మ తరహా పరిశ్రమలు, చేనేత కార్మికులకు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే వాటికి సంబంధించి రుణాలను మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21న అనంతపురంలో రుణమేల కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని, అర్హులైన వారందరూ కూడా రుణాల కోసం దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారి రాజశేఖర్ రెడ్డి, నాగరాజు రావు, హ్యాండ్లూమ్ ఏడి బసవరాజు, ఎంపీపీ చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, దళిత గిరిజన హక్కు పోరాట సమితి నాయకులు మీనుగ గోపాల్ వీరితోపాటు ఔత్సాహిక పారిశ్రామికవేతలు, స్వయం సహాయక సంఘాల లీడర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని ఉంతకల్ గ్రామానికి చెందిన హేమంత్ కుమార్ (9) అనే విద్యార్థి బుధవారం గ్రామ శివారులోనే హెచ్ఎల్సీ కాలువలో గల్లంతైన విషయం విధేయతమే. శుక్రవారం డి. హీరోహాల్ మండలం నాగలాపురం గ్రామ సమీపన హెచ్ ఎల్ సి కాలవలో శవం పై లభ్యమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. హేమంత్ కుమార్ తల్లి రెండేళ్ల క్రితమే ఓబులాపురంలో మృతి చెందింది. అప్పటినుండి హేమంత్ కుమార్ తో పాటు చంద్రశేఖర్ గాయత్రీలు గుంతకల్లు గ్రామంలో ఉండే వారి అమ్మమ్మ తాతయ్యల దగ్గర ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఏమంత కుమార్ నాలుగో తరగతి చదువుతున్నాడు. చదువులో బాగా రాణిం చేవాడని ఉపాధ్యాయులు అన్నారు. తోటి విద్యార్థులతో కలిసి బుధవారం హెచ్ఎల్సీ కాలువలో ఈత కోసం వెళ్ళాడు. దాంతో గల్లంతయి గురువారం శవమైలభ్యమయ్యాడు. దీంతో అమ్మమ్మ శంకరమ్మ, తాతయ్య హనుమం తలు కన్నీరు మున్నేరు అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బొమ్మనహాళ్ ఎస్సై శివ సంఘటన స్థలాన్ని పరిశీలించి శవానికి పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఫ్యామిలీ డాక్టర్ తో ప్రయోజనాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పల్లె ప్రజలకు వైద్య సేవలను మరింత చెరువచేసేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం ఉపయోగపడుతుందని పీహెచ్సీ వైద్యులు మహేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఉద్దేహాళ్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో వైయస్సార్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు బి పి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు వైద్య సేవలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ యుగంధర్, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఎం ఎల్ హెచ్ పి నాగమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఓటు హక్కును నియోగించుకోండి

విశాలాంధ్ర-గుంతకల్లు : కళాశాల విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలని గుంతకల్లు తాహశీల్దార్ బి.రాము శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా తాహశీల్దార్ బి. రాము మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుంతకల్లు మండలంలోని ఐదు డిగ్రీ కళాశాలలో 7 జూనియర్ కళాశాలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను కళాశాల విద్యార్థులు తెలియజేయాలన్నారు. ఓటు హక్కు పై చైతన్యం కల్పించాలని 18 సంవత్సరాలు నిండిన ఓటు హక్కు నమోదు కొరకు కళాశాలకు ముగ్గురు, నలుగురు సిబ్బందితో గ్రూపులు ఏర్పాటు చేసుకుని ప్రతి కళాశాలకు వెళ్లి విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు.భారతీయ పౌరుడిగా తన బాధ్యత గురించి వివరించాలన్నారు. మూడు,నాలుగు తేదీలలో అందరూ బూత్ స్థాయి అధికారులు ఫారం 6, 7, 8 లు స్వీకరించడానికి ఉదయం నుండి సాయంత్రం వరకు ఉంటారన్నారు.ఈ సదా అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియం చేసుకోవాలని తెలియజేశారు.

రైతు భరోసా కేంద్రం

విశాలాంధ్ర -గుమ్మగట్ట : మండలం లోని పులకుంట లో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. పూల కుంట గ్రామంలో జరుగుతున్న గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశమునకు హాజరయ్యారు. ఈ సమావేశం నందు జెడిఎ లక్ష్మీ నాయక్ మాట్లాడుతూ రబీ కి సంబంధించి వేరుశనగ విత్తన పంపిణీ, సున్న వడ్డీ పంట రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు భరోసా కేంద్రం నందు ఎరువులు విత్తనాలు పురుగుమందులు, పంట నష్టం, పొలంబడి మరియు జాతీయ ఆహార భద్రత మిషన్ అంశాల పైన రైతులతో చర్చిం చారు. అలాగే రైతు భరోసా కేంద్రాలలో అందుతున్న పలు రకాల సేవలు గురి ంచి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు లు సహాయ వ్యవసాయ సంచాలకులు రాయదుర్గం ఎల్ లక్ష్మనాయక్ మం డల వ్యవసాయ అధికారి నిర్మల్ కుమార్ ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లు గా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-యాడికి: 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరు ఓటర్లు గా నమోదు చేసుకోవాలని శుక్రవారం ఈ ఆర్ ఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం తహశీ ల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అలెగ్జాం డర్, డిప్యూటి తహశీల్దార్ బాలమ్మతో వారు సమావేశమై మాట్లాడారు. స్వీప్ కార్యక్రమాలు కొన సాగించి ప్రజలకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఓట్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని,సిస్ట మాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) లో భాగంగా విద్యా సంస్థల్లో నూతన ఓటర్ల కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.బుగ్గ రోడ్డులో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంను తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల పై వసతి గృహ వార్డెన్ జ్యోతిని అడిగి తెలుసుకున్నారు.

అగ్రి ల్యాబ్‌ను పరిశీలన

విశాలాంధ్ర- రాయదుర్గం: పట్టణంలోని వ్యవసాయ కమిటీ మార్కెట్ నందు ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ శుక్రవారం నాడు జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ వ్యవసాయ రికార్డులు పరిశీలించారు. అనంతరం ల్యాబ్‌లోని విత్తనం మొలక శాతం పరీక్ష కోసం ఉంచిన మొక్కజొన్న, టమాటో, మిరప రకాల విత్తనాలను పరిశీలించారు . అధికారులకు వివరిస్తూ ఎరువులకు సంబంధించిన నమూనాలను ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ కి వచ్చినటువంటి విత్తన మరియు ఎరువుల నమూనాలను వచ్చిన వెంటనే పరీక్షలు జరిపి నమూనా పరీక్షల వివరాలను తక్షణమే పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి లక్ష్మణ నాయక్, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ అగ్రికల్చర్ ఆఫీసర్ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల కు వైసీపీ అండ

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు అండగా ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా పనిచేస్తున్న వైఎస్సార్సీ పార్టీ రాష్ట్ర ప్రజలకు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణ నందు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపీ తలారి రంగయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పైలా నర్సింగయ్య మాట్లాడుతూ భోజరాజు నాయక్ చైర్మన్ గాను, వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు మరియు సభ్యుల కు ప్రమాణ స్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే అహర్ని శములు రాష్ట్ర ప్రగతి కోసమే వైఎస్ఆర్సిపి పార్టీ పనిచేస్తుందన్నారు. మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ యార్డసిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు

మురికి కుంటలా శిల్పా లేపాక్షి నగర్

పాములు తేళ్ళు విషపురుగులతో స్థానికుల సహవాసం
అక్రమంగా వంక కాలువను పూడ్చి నిర్మించిన శిల్పా లేపాక్షి నగర్.
నగర్ లో మురుగు నీటిని పరిశీలించిన సీపీఐ శ్రేణులు
తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: అనంత రూరల్ పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామ శివార్లలో నిర్మించిన శిల్పా లేపాక్షి నగర్ లో మురుగు నీరు,దుర్గంధం,విషపురుగులతో స్థానిక ప్రజలు సహవాసం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. గత మూడు నెలల కాలంలో పలు దపాలుగా కురిసిన భారీ వర్షాలకు శిల్పా లేపాక్షి నగర్ జలదిగ్బంధంలో చిక్కుకుని పోయిన విషయం తెలిసిందే.దీంతో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పలువురు ఆపార్టీ శ్రేణులతో కలసి లేపాక్షి నగర్ ను సందర్శించారు.ముందుగా లేపాక్షి నగర్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు.అనంతరం లేపాక్షి నగర్ లో ఏరులై పారుతున్న మురుగు నీరు, మురికి కుంటలు గా మారిన ఖాళీ స్థలాలను పరిశీలించి రోడ్లన్నీ కలియ తిరిగారు.లేపాక్షి నగర్ లో ఇంటింటికి తిరిగి గత మూడు నెలలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కర్నూలుకు చెందిన శిల్పా సోదరులు వంక కాలువను పూడ్చి శిల్పా లేపాక్షి నగర్ ను స్థాపించారని విమర్శించారు. ఆహ్లాద కరమైన వాతావరణం వుంటుందనే నమ్మకంతో ఉపాధ్యాయులు,ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులు లక్షల రూపాయలు వెచ్చించి ఇళ్ళు, ఖాళీ స్థలాలు కొనుగోలు చేశారని దీంతో కోట్ల రూపాయల సొమ్మును శిల్పా సోదరులు అప్పనంగా ఆర్జించారని మండిపడ్డారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు శిల్పా లేపాక్షి నగర్ మురికి కుంటలను తలపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. గతంలో స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్ సహా సంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా తెలియ జేసినా ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు. ఖరీదైన భవనాల చుట్టూ నెలలకొద్దీ మురుగు నీరు చేరడంతో పాములు,తేళ్ళు, విషపురుగులు ఇళ్ళలోకి చేరి ప్రజలను ఆసుపత్రిపాలు చేశాయని అనుక్షణం ప్రాణభయంతో బ్రతుకు తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.కోట్ల రూపాయలు గడించి లేపాక్షి నగర్ లో ఇళ్ళు ఖాళీ స్థలాలు విక్రయించారే గాని వారికి మౌళిక సదుపాయాలు కల్పించడంలో నిర్వాహకులు నిర్లక్ష్యం వహించారని విచారం వ్యక్తంచేశారు. గత మూడు నెలలుగా లేపాక్షి నగర్ లో మురుగు నీరు ఏరులై పారుతున్నా రెవెన్యూ,పంచాయతీ, మండలాధికారులు నెలనెలా జీతాలు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారని విరుచుకు పడ్డారు. లేపాక్షి నగర్ సమస్య ఏపి ముఖ్యమంత్రి సహా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు.13 సంవత్సరాలుగా సుమారు నాల్గు వందల ఇళ్ళకు పంచాయతీ అధికారులు గుత్తలు

వసూలు చేసుకుంటూ రసీదులు ఇవ్వడం లేదని విరుచుకు పడ్డారు. శిల్పా లేపాక్షి నగర్ నుండి గ్రామ పంచాయితీ అధికారులు ఆదాయం ఆర్జిస్తున్నారేగాని వారికి మౌళిక సదుపాయాలు కల్పించాలన్న ఇంకిత జ్ఞానం వారికి లేకుండా పోయిందని తూర్పారబట్టారు. జిల్లా కలెక్టర్ సహా స్థానిక ఎమ్మెల్యే సైతం శిల్పా లేపాక్షి నగర్ లో నివాసమున్న ప్రజల కష్టాలు, పారిశుధ్య సమస్యలు కళ్ళారా చూడాలని సూచించారు. శిల్పా లేపాక్షి నగర్ లో మౌళిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ పోరాటం ఆగదని హెచ్చరించారు.

శిల్పా లేపాక్షి నగర్ ను జిల్లా కలెక్టర్ సందర్శించాలి.....సీపీఐ నాయకుల రాస్తారోకో...

అనంతరం శిల్పా లేపాక్షి నగర్ ఎదుట జాతీయ రహదారి పై సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు.దీంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి పోయింది.వెంటనే సమాచారం అందుకున్న ఇటికెల పల్లి సీఐ మోహన్ తనసిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహా పలువురు నాయకులను అరెస్టు చేసి.రాప్తాడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం సొంత పూచీకత్తు పై విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ అనుబంధం ఏపి మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి,గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, అనంత రూరల్,రాప్తాడు మండల కార్యదర్శులు రమేష్,రవీంద్ర, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళ్ళాయ్ స్వామి,వంశీ, నాయకులు ఎర్రపోతన్న,దేవ,లికిత్,అంజి, సిద్ధప్ప, రామంజి, రాముడు,మల్లికార్జున ఎర్రిపోతన్న, నాగభూషణ, చలపతి, రెడ్డప్ప,రాజు, పెద్దన్న, రఫీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఈ నెల 7,8 తేదీల్లో ఒంగోలులో జరగనున్న సీపీఐ, ఎఐటియుసి అనుబంధం ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో కార్మిక సంఘాల నాయకులతో కలసి గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 7 న ఒంగోలులో కార్మికుల ప్రదర్శన,భహిరంగ సభతో ప్రారంభమౌతాయన్నారు.8 న ప్రతినిధుల సభలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తారన్నారు.రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.పారిశు ధ్య ,ఇంజనీరింగ్ కార్మికులకు వ్యత్యాసం లేకుండా కనీస వేతనం 26 వేల రుపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన ఏపి ముఖ్యమంత్రి తన మాటను నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు.60 సంవత్సరాలు పూర్తయిన వృద్ధ కార్మికుల వారసులను విధుల్లోకి తీసుకోవాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులనే పేరుతో మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు నిలుపుదల చేయడం సరికాదన్నారు.ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుమలయ్య,శివకృష్ణ,మాధవయ్య,యర్రప్ప,గిరి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పించన్లు నిలిపివేత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని చీకలగురికి గ్రామంలో ప్రతినెల వృద్ధులకు వికలాంగులకు వైఎస్సార్ పింఛన్లు కానుకగా పంపిణీ చేస్తున్నారు. అయితే దీనికి విడ్డూరంగా చీకలగురికి గ్రామంలో అధికార పార్టీ నాయకులు గతంలో నెలలో ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పలువురు ఎస్సీ, బిసి వృద్ధులు పాల్గొన్నారని 12 మంది వృద్ధులు పింఛన్లు అధికార పార్టీ నాయకులు వాలెంటర్లు నిలిపివేశారు. ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం పింఛన్లు వస్తాయని వృద్ధులు ఆశా వాలెంటర్లు నిరశనచేశారు.

జగనన్న సంక్షేమ పథకాలు పేదలకు వరం

విశాలాంధ్ర- శెట్టూరు: నవరత్నాలు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేర్చుకోవడం తో జగనన్న పాలన పై ప్రజల్లో సంతృప్తి వ్య క్తం అవుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ అన్నారు. శుక్రవారం కరిడిపల్లి, చింతరలపల్లిలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. జడ్పిటిసి మంజునాథ్, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా ఈ మూడు సంవత్సరాలు చేకూర్చిన లబ్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకం పొందిన ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. పెరుగు పాలెం తిమ్మరాజు, సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ రమేష్, కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, శ్యాంసుందర్ చౌదరి, బాబురావు, గౌరయ్య, డిప్యూటీ

తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి , ఇంచార్జ్ ఎంపీడీవో గంగాపతి, మండల్ ఇంజనీర్ కాంచన,మండల విద్యాశాఖ శ్రీధర్, ఏపీవో రమేష్, ఏపీఎం సదనప్ప , పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి, గాయత్రి, హెల్త్ సెక్రెటరీ మాధవి, సత్యనారాయణ, వీరాంజనేయులు, ఎర్రి స్వామి ఆశావర్కర్లు అంగన్వాడి టీచర్లు , గ్రామ వాలెంటర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం తూతూ మంత్రంగా సాగింది. మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు లేక కింద స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ పద్మ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షకీలా బేగం, వైద్యాధికారి శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, వైస్ ఎంపీపీలు రమేష్, నాగరత్నమ్మ, కోఆప్షన్ నెంబర్ మభూ, సర్పంచ్లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

12న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- శింగనమల: మండల కేంద్రంలోని రామాలయంలో రైతు సంఘం నియోజకవర్గ మహాసభ బండి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిరుతలమల్లికార్జున, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామిలు హాజరయ్యారు.

అనంతరం వారు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక వంటి వాడని, రైతు లేనిదే రాజ్యం లేదన్న నానుడి అయితే పాలక పక్షం నాయకులు దీన్ని గాలికి వదిలేసి రైతులను ఈ కోశానా ఆదుకోకుండా రైతులపై మోయలేని భారాన్ని మోపుతూ రైతుల నడ్డి విరుస్తున్నారని, రైతుల బోరు బావులకు మీటర్ల అమర్చి రైతులపై భారాన్ని మోపుతున్నారని, అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు వేరుశనగ, మొక్కజొన్న, కంది, మిరప, టమోటా, పెసర, అలసంద, జొన్న ,సెనగ ఉద్యానవన పంటలు చీని, దానిమ్మ, జామ, ఆకుకూరల పంటలు పూర్తిగా నష్టపోయి ప్రైవేట్ వ్యక్తుల దగ్గర తెచ్చిన అప్పులు కూడా తీర్చలేని స్థితిలో రైతు కొట్టుమిట్టాడుతుంటే ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ లను అందించి ఆదుకునేది పోయి రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం దగా చేస్తోందని ఆరోపించారు. అనంతరం రైతు సంఘం నియోజకవర్గ నూతనకమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా మధు యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రాము, సహాయ కార్యదర్శిగా గోపాల్ ,కమిటీ సభ్యులుగా 14 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేతి వృత్తుదారుల సంఘం జిల్లా నాయకులు హరికృష్ణ, ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, బి కే ఎస్ సిపిఐ మండల కార్యదర్శి మర్రి స్వామి, గార్లదిన్నె మండల కార్యదర్శి రాజశేఖర్ శెట్టి, మారుతి, వెంకటరెడ్డి, ఓబులపతి, నేసే మధు ప్రభాకర్, రామాంజనేయులు, రమేష్, ఆదెన్న, గిరిమ్మ, కోనప్ప, చిన్నప్ప, తాతయ్య, వివిధ మండలాల రైతులుతదితరులు పాల్గొన్నారు.

దోమలకు నిలయాలుగా పాల్తూరు డ్రైనేజీలు

విశాలాంధ్ర-విడపనకల్లు: డ్రైనేజీ కాలువలు లేక దోమలకు నిలయా లుగా రోడ్లు మారాయి. పాల్తూరు గ్రామ పంచాయతీ దాసరి కాలనీలో రోడ్లు పై మురికి నీరు నిల్వ ఉండటంతో శుక్రవారం ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు చన్నరాయుడు ఇందిరా నగర్ వీధి కాలనీ వాసులు ఏఐటీయూసీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. మా కాలనీలో సిసి రోడ్లు లేకపోవడంతో రోడ్లు పై మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల చాలా ఇబ్బందులు పడటం జరుగుతుందని, ఇటీవల కురిసిన వర్షాలకు చెత్తా చెదారం పేరుకు పోయి డ్రైనేజీలు లేక వీటిని తొలగించకపోవడంతో అవి దుర్గంధం వెదజల్లుతూ దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. చీకటి పడగానే డ్రైనేజీల్లోని దోమలన్ని ఇండ్లలోనికి ప్రవేశిస్తు న్నాయి. ముఖ్యంగా చిన్నారులకు అవి తీవ్రంగా కుడుతున్నాయి. అసలే సీజనల్ జ్వరాలు ప్రభలుతున్న తరుణంలో వీటి మూలంగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, జ్వరాలు ప్రభలే అవకాశం ఉంది. దోమలు నివారణకు డిడిటి, బ్లీచింగ్, ఎబెట్ మందులు పిచికారి చేయించాలని కాలనీ వాసులు కోరారు.

పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలో ఎంతో అభివృద్ధి కోసం పురపాలక సంఘం కోట్ల రూపాయలు నిధులు వేచించి రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తుందని పట్టణం విస్తీర్ణం పెరగడానికి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ పట్టణ విస్తీర్ణం కోసం కోట్ల రూపాయలు నిధులు వేచించామని పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని రోడ్ల వెడల్పుకు ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా ధర్మవరం గేట్ అందరికీ ఇబ్బందికరంగా మరి నందన త్వరలో ధర్మవరం గేటు కూడా పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి సమయంలో రోడ్డు వైండింగ్ ప్రజలు ఆగ్రహం చెందకుండా పట్టణ అభివృద్ధి వైపు చూడాలని తెలియజేశారు.

జాతీయ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాప్తాడు: గత నెల 25 నుండి 29వ తేదీ వరకు కర్నూలు నగరంలో జరిగిన 35వ సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ పోటీల్లో ఏపీ జట్టు తరపున అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని సెయింట్ విన్సెంట్ పాఠశాలలో చదువుతున్న జి.మౌనికప్రియ బాలికల విభాగంలో, బాలుర విభాగంలో ఎ.భానుశంకర్ ఏపీ జట్టు తరపున అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండు విభాగాలను ఏపీ జట్టును మొదటి స్థానంలో రాణించడానికి కీలకపాత్ర పోషించాలని పీఈటీ నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జ్ఞానమ్మ, హెచ్ఎం సిస్టర్ అమల, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను శుక్రవారం అభినందించారు. సిస్టర్ అమల మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా బాగా రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రాణించిన ఈ విద్యార్థులను అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని పీఈటికీ సూచించారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని 2 వ వార్డులో టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ .జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి టిడిపి నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గౌడ్, టిడిపి మాజీ మార్కెట్ చైర్మన్ జి.వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ముక్కన్న రామాంజనేయులు, కేశ ప్ప,మాజీ ఎంపీపీ అడ్వకేట్ ప్రతాప్ నాయుడు, వాల్మీకి రాము, నందీశ్వర్ బండారు రామన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 03, డిసెంబర్ 2022

ఉపాధి హామీ పథకంలో అక్రమాలు అరికట్టండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని సీపీఐ అనుబంధం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్వామా కార్యాలయంలో వ్యకాస జిల్లా నాయకుడు ప్రభాకర్ తో కలసి ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో శింగనమల మండలం సలకం చెరువు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్నారు.5 మందికి రైతుల పేర్లతో భూమి ఉన్నట్లు నమోదు చేయించి డ్రై ల్యాండ్ హార్టికల్చర్ పనుల్లో బోగస్ బిల్లులు చేశారని ఆరోపించారు.అనామత్తుగా గ్రూపును సృష్టించి పనిచేసినట్లు దొంగ సంతకాలు చేయించి వంద పనిదినాలు పూర్తి అయినట్లు మస్టర్ కల్పించి బిల్లులు చేశారని అసహనం వ్యక్తం చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ నారాయణ స్వామి కనుసన్నల్లోనే ఈ తతంగం నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలను కులాల వారీగా విభజించి గ్రామాల్లో కక్షలు రిపుతున్నాడని దుయ్యబట్టారు. గతంలో ఈ వ్యవహారాన్ని జిల్లా కలెక్టర్ తోపాటు తమకు ఫిర్యాదు చేశామని అయినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. ఎంపిడివో కు విషయం తెలిసినా చుచిచూడనట్లు వ్యవహరిస్తున్నాడని అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి : రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడ పోటీలకు చెన్నేకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. గురువారం అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం లోని పామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాల బాలికల విభాగంలో జిల్లా స్థాయి లో రాష్ట్రస్థాయికి టోర్నమెంట్స్ కం సెలక్షన్స్ నిర్వహించబడ్డాయి. ఈ సెలక్షన్లలో సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మంటలు కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముక్తానంద మంచి ప్రతిభను కనబరిచి వాలీబాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర ప్రసాద్ మరియు పిడి నల్లప్ప తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ముందు ముందు మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యేందుకు తమ వంతు శాయశక్తుల సహాయ సహకారాన్ని అందిస్తామని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విజేత

ముక్తానందును పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందించారు. వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ముక్తానంద మాట్లాడుతూ తాను నేడు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడానికి వెనుక ఉపాధ్యాయులు కృషి ఎంతగానో ఉందని అన్నారు. తాను మరింత మెరుగ్గా క్రీడలలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎదిగేందుకు తన వంతు శాయశక్తుల కృషిచేసి తాను చదివిన పాఠశాలకు క్రీడలలో తాను రాణించేందుకు ప్రోత్సహించిన ఉపాధ్యాయ సిబ్బందికి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తానని అన్నారు. మీ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో అర్చకులకు శిక్షణ

విశాలాంధ్ర-కదిరి: దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో అర్చకులకు శిక్షణ కార్యక్రమం శ్రీమత్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించారు.శుక్రవారం జిల్లాలోని అన్ని అగమములకు సంభందించిన అర్చకులకు అగమ విధానాలు,అర్చక విధుల పట్ల శిక్షణ నిర్వహించినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ వేదాంతం రాజ గోపాల చక్రవర్తి,ఆలయ ఈఓ పట్టెం గురు ప్రసాద్,చైర్మన్ గోపాల కృష్ణ,ఆలయ అర్చకులు వెంకట నరసింహ చార్యులు, పార్థ సారథి ఆచార్యులు,అంజన్ కుమార్ అచార్యులు పాల్గొన్నారు.

రాప్తాడు ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఏపీ శ్రీనివాసులు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ కమిటీని శుక్రవారం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి పెనుగొండ టిడిపి కార్యాలయం నందు ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా రాప్తాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ బీ చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన ఏపీ శ్రీనివాసులును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నేకొత్తపల్లికి చెందిన ఏపీ శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సీలు పడుతున్న కష్టనష్టాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎస్సీలకు తెలుగుదేశం పార్టీ చేసిన మంచి పనులను తెలియపరచి బలహీనవర్గాల్లో చైతన్యం తీసుకువస్తామని శ్రీనివాసులు అన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ఎస్సీలకు తగు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ రాప్తాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షునిగా తనను నియమించినందుకు పరిటాల సునీత ,శ్రీరామ్ , బి కె పార్థసారథి, ఎల్ నారాయణ చౌదరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఎప్పుడు ఏ అవసరం వచ్చినా పార్టీలో కష్టపడతామని, ఎస్సీలకు వైసీపీ చేస్తున్న అన్యాయాన్ని ఎండగడతామని పేర్కొన్నారు. ఎస్సీ లభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

అయ్యప్ప పడి పూజకు రెండు లక్షలు విరాళం

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలో వెలసిన అయ్యప్ప స్వామీ ఆలయంలో 10న జరగనున్న అయ్యప్ప పడి పూజకు రెండు లక్షల రూపాయలు వాల్మీకి విద్యాసంస్థల అధినేతలు పవన్ కుమార్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అంద చేశారు.శబరిమల సన్నిధానంలో పూజలు నిర్వహిస్తున్న మేల్ శాంతి బ్రహ్మశ్రీ పరమేశ్వరన్ బూద్రి చే కేరళ వాయిద్యాలతో పడి పూజ నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ యాదవ్, నాగ రాజు, గణేష్, మను, రాఘవ పాల్గొన్నారు.

ఓటు నమోదుకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర -బుక్కపట్నం: 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు, మరియు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దరఖాస్తు చేయనివారు దరఖాస్తులు చేసుకోవచ్చని తహసిల్దార్ నటరాజ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు 1-1-23 వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవచ్చని ఓటు నమోదు ఆన్లైన్ , బి ఎల్ ఓ , తాహసిల్దార్ కార్యాలయం నందు నమోదు చేసుకోవచ్చని, అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకొని వారు గ్రాడ్యుయేట్లు ఫామ్ 16 నందు , ఉపాధ్యాయులు ఫామ్ 19 నందు ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు తీసుకోవాలని తాహసిల్దార్ తెలిపారు.

సిఐగా కంబగిరి రాముడు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ పోలీస్ స్టేషన్ కేంద్రంగా నూతనంగా ఏర్పాటు అయిన ముదిగుబ్బ సర్కిల్ కు సిఐగా శ్రీ కంబగిరి రాముడు శుక్రవారం నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించాడు. ఈ సందర్భంగా ముదిగుబ్బ ఎస్సై హేమంత్ కుమార్, పోలీస్ సిబ్బంది అందరూ నూతన సీఐ కంబగిరి రాముడికి శుభాకాంక్షలు తెలిపారు.

సత్యసాయి సేవా సమితి అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి నందుశుక్రవారం వివిధ గ్రామాల నుండి వైద్యపరీక్షల నిమిత్తం వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు ఆరోగ్య కార్యకర్తలకు వైద్య పరీక్షలు అనంతరము, మధ్యాహ్నం నారాయణ సేవలో భాగంగా వచ్చిన వారందరికీ భోజన సౌకర్యము మరియు, వాటర్ పాకెట్లను 100 మందికి అందజేసినాము. ఇదే రోజున హాస్పిటల్లో ప్రసవించినటువంటి నవజాత శిశువులకు నలుగురికి దుస్తులు అందజేసినాము. ఈ కార్యక్రమానికి చరిత్ర ఉపన్యాసకులు కీర్తిశేషులు శ్రీరాములు యొక్క కుటుంబ సభ్యులు అందరూ సహకరించి నారాయణ సేవలో పాల్గొని సేవలందించినారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద పరిశీలన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులైన యోగేష్ బాబు, డిఈఈ పనిధర్నాథ్ రెడ్డి, పాఠశాల జగనన్న గోరుముద్ద అమలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న కోడిగుడ్లు, చిక్కీలు, బియ్యము క్వాలిటీని పరిశీలించారు. అనంతరం స్టాక్ వివరాల రిజిస్టర్లు తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ. ఉపాధ్యాయులు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ బృందం, పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - అగళి: కర్ణాటక రాష్ట్రం శిర పట్టణంలో అగళి జడ్పీటీసీ ఉమేష్ సోదరులు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. సందర్భంగా జడ్పిటిసి ఉమేష్, గుండుమల తిప్పేస్వామి తో పాటు నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సోదరుడు గుండుమల చంద్రప్ప, మాజీ సర్పంచ్ రవికుమార్, ఆగలి, రోళ్ల మండల కన్వీనర్ లు కుమార్ స్వామి, దాసిరెడ్డి, తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గురుమూర్తి, శ్రీనివాసులు, అగలి, రోళ్ల మండల ప్రధాన కార్యదర్శులు జీకే ఈరన్న, జయన్న, క్లస్టర్ ఇంచార్జ్ శివన్న, రాగి లింగంపల్లి, ఎంపీటీసీ చంద్రప్ప, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు రఘు, తాలూకా టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కెంచు యాదవ్, తెలుగు యువ నాయకులు శ్యాంసుందర్, హనుమంతరాయప్ప, వీరితో పాటు తెలుగు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి రైల్వే స్టేషన్‌లో బైపాస్ లైన్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంతకల్లు : గుత్తి రైల్వే స్టేషన్ దగ్గర నిర్మించిన బైపాస్ లైన్ ను దక్షిణ మధ్య రైల్వే శుక్రవారం ప్రారంభించింది.ఈ విషయం దక్షిణ మధ్య రైల్వే ప్రముఖ ప్రజా సంబంధాల అధికారి సీ హెచ్ .రాకేష్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే రూ. 43 కోట్లతో 3.2 కిలోమీటర్ల దూరం కొత్త బైపాస్ లైన్ నిర్మాణం,గుత్తి స్టేషన్‌లో బైపాస్ లైన్ ఏర్పాటు చేయడం వల్ల గుత్తి - ధర్మవరం - గుత్తి - రేణిగుంట లైన్ల మధ్య రైలు రాకపోకలు ఇక సులభతరం అన్నారు.దక్షిణ మధ్య రైల్వే ఇటీవలి కాలంలో అనేక ట్రాఫిక్ సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రయాణీకుల మరియు సరుకు రవాణా రైళ్లను సజావుగా , సులభంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టిందన్నారు.ఈ క్రమంలో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు ప్రధాన జంక్షన్ల వద్ద చేపట్టిన కీలక పనుల్లో బైపాస్ లైన్ల నిర్మాణం ఒకటన్నారు.గుత్తి జంక్షన్‌లో 3.2 కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ బైపాస్‌లైన్‌ను రూ.43 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించారని తెలిపారు.

ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములో శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అనగా 5 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డి ఈ నాగేంద్ర శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ 132/33 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్లు మరమ్మత్తులు ఉన్నందున సరఫరా ఉండదని, కావున ప్రజలు గమనించి సహకరించవలసిందిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈలు నాగభూషణం, కొండారెడ్డి పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ రాశాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ స్కూల్లో ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయాలని ఏఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 17 పంచాయతీలు దాదాపు 185 గ్రామాలు ఉన్న తనకల్లు మండలం కదిరికి 23 కిలోమీటర్ల దూరం ఉందని, ఈ మండలంలో ఉండే పేద మధ్యతరగతి వారు డిగ్రీ చదువుకోవాలంటే కదిరి మదనపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని, కావున జిల్లా విద్యాధికారులు ఈ విషయంపై స్పందించి వెంటనే డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. మూతబడిన బీసీ ఎస్టీ సంక్షేమ హాస్టల్లో కూడా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పరీక్షల సమయాల్లో విద్యార్థులు సరైన సమయానికి వెళ్లలేక సరైన సమయానికి వాహనాలు లేక చాలా ఇబ్బందులకు



గురవుతున్నారు అన్నారు. విద్యార్థుల సమస్యలతో పాటు సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు హాస్టల్లో పునరుద్ధరణ జరగాలని, లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షునిగా అనిల్ ప్రధాన కార్యదర్శిగా మనోజ్ నాయుడు, ఉపాధ్యక్షులుగా వేణు, నరసింహులు, విష్ణు, జస్వంత్, సహాయ కార్యదర్శులుగా అస్లాం భాష, గణేష్, ప్రశాంత్, మనీ, కోశాధికారిగా, అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అసమానతలు రూపుమాపుదాం

విశాలాంధ్ర - హిందూపురం : సమాజంలో పేద, ధనిక అన్న అసమానతలను చదువు అనే ఆయుధంతో రూపుమాపుదామని అదరపు జిల్లా జడ్జి కే. శైలజ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, విద్యార్థినులు రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హక్కులతోపాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలని, ముఖ్యంగా ఆడపిల్లలు బాగా చదువుకొని తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని, దీనికి తోడు సమాజంలో చోటు చేసుకుంటున్న దుష్పరిమానాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని, ఆడపిల్లల పట్ల సమాజం కూడా తగిన బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యకు పేదరికం డబ్బు అడ్డు కాదని, నైపుణ్యవంతమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా

నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు ఏ డి జె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ ఏజిపి. శ్రీనివాస్ రెడ్డి, టూ టౌన్ సీఐ. వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, న్యాయవాదులు సుదర్శన్, నాగప్ప ,సిద్దు, నాగరాజు రెడ్డి, నారాయణ గౌడ్,ఆసిఫ్, రమేష్, కళావతి, నవేరా, లోకదాలత్ శారద, హేమావతితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగరవేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాను ఎగరవేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సేవ్ ధర్మవరం అనే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆరో వార్డు కేశవ నగర్ లో వారు పర్యటించారు. అక్కడి ప్రజలు కూడా చిలకమ్మ మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడిచినా కూడా రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల భారీ నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలదేనని వారు తెలిపారు. ధర్మవరంలో చేనేత కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, చేనేతలను ఆదుకోకపోవడంతో బలవంతంగా మరణించడం చాలా బాధాకరమని తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, చేనేత కార్మికులకు అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఈ

ప్రభుత్వంలో అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులు అధికమయ్యాయని, ప్రజలు భయపడవలసిన పని లేదని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ సమస్యల్లో తాను షేవ్ ధర్మవరం కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఎన్నో సమస్యలు నా దృష్టికి వస్తున్నాయని మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో తెలిపి, అధికారుల ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన హెూమాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని మార్కెట్ వీధిలో గల భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మూడవ రోజు శుక్రవారం అర్చకులచే విశ్వకేశాన ఆరాధనము, పుణ్యాహవాచనము, అగ్ని ప్రణయం క్షీర జలదాశివాసములు ఆదివాల, నవగ్రహ, గణపతి హెూమములు తదితర కార్యక్రమాలను మంగళ, వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య, ఘనంగా శ్రీ పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింక రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప, కమిటీ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 25 మంది పురోహితులచే పూజా కార్యక్రమాలను ఘనంగా భక్తాదుల నడుమ నిర్వహించారు. తదుపరి కుల బాంధవులు కార్యవర్గ సభ్యులు సాంప్రదాయ దుస్తులతో, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కలశ శోభాయాత్రను నిర్వహించారు. ఈ శోభాయాత్రలో కూడా ఎమ్మెల్యే సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల కూడా పాల్గొన్నారు. పద్మశాలీల కులదైవంగా పూజింపబడుతూ చేనేత కుటుంబాల కొంగుబంగారమైన శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన రుషింద్రుల వారి దేవాలయంలో ఆలయ శిఖర, గర్భాలయ, ముఖ మండప ,రాజా గోపురముతో సర్వాంగ సుందరముగా కమిటీ ఆధ్వర్యంలో చేయించడం జరిగింది. తదుపరి గ్రామోత్సవము,

అగ్ని ప్రణయసం అర్చకులు నిర్వహించగా, దాదాపు 2000 మంది పద్మశాలీల ఆడపడుచులు కలశాలతో గాంధీనగర్ మారుతి రాఘవేంద్ర స్వామి దేవాలయం నుండి శోభాయాత్రగా ఊరేగింపుగా వచ్చి, మార్కండేయ స్వామి దేవాలయం కు చేరుకున్నారు. ఈ వేడుకలు డిసెంబర్ 4వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ అధ్యక్షులు తెలిపారు. అనంతరం శ్రీ అన్నమయ్య సేవా మండలి వారి ఆధ్వర్యంలో పోరాల పుల్లయ్య శిష్య బృందం ఆధ్వర్యంలో కేరళ పంచమ సింగారి వాయిద్యం అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు సమన్వయ కమిటీ సభ్యులు, సహాయ కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులు, ప్రచార కార్యదర్శులు, డైరెక్టర్లు ,అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ' రాష్ట్రానికి

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలో ఉన్న మొదటగా రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం సభను గుంతపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమంలో మొదటి గా సభన గుంతపల్లి నుంచి ప్రారంభించి దాంపల్లి గొల్లపల్లి కుర్లి బండిమీద కొత్తపల్లి ఈ కార్యం నిర్వహించామని తెలియజేశారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఈ జగన్మోహన్

రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక ఇబ్బందులను గురి చేస్తున్నారని, ప్రతి సంక్షేమం పథకం పైన ఏదో ఒక సాగు పెట్టి అర్హులైన ప్రజలకు అన్యాయం చేస్తున్నాడని, అదేవిధంగా నిత్యవసర సరుకులు కరెంటు బిల్లులు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ మితిమీరిన ధరల్లో పెంచేశారని, ఇక ఇసుక రవాణా తో రాష్ట్ర ప్రజలను ఒక చిన్న రూమ్ కట్టుకునే పరిస్థితిలో లేరని తెలియజేశారు. తలుపుల శ్రామికులు పనులు లేక పులివెందులకు ఇడుపులపాయికి వలస పోతున్నారని తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెపుతారని తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి ఇదేం కర్మ గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పర్వీన్ భాను, నాగేంద్ర కుమార్, స్థానిక మండల కన్వీనర్ ముబారక్, రాజారెడ్డి, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, గోపాల్, నారాయణరెడ్డి, అలీపీరా, జయచంద్ర, రాధాకృష్ణ, రాజా, అక్బర్, విశ్వనాథ్, అశోక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు సమక్షంలో విద్యార్థులకు

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఉబ్బరవాండ్లపల్లి, గుండువారిపల్లి, ఓబుళరెడ్డిపల్లి,కుర్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు అభ్యసిస్తున్న విద్యార్థి, విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష ఫీజు తలుపుల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డీకే బాబు తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సమక్షంలో 310 మంది విద్యార్థులకు 44 వేలు నగదును అందజేశారు. ప్రధానోపాధ్యాయుల ఉపాధ్యాయులు బృందం డీకే బాబును దృశ్యాలవతో సన్మానించారు. అదేవిధంగా పారిశుద్ధ కార్మికులకు రూ.25,000 నగదు అందజేశాడు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, విశ్వనాథరెడ్డి, రామచంద్ర, రామచంద్రారెడ్డి,శ్రీ వాచిరెడ్డి, నజమునిషా బేగం, మాజీ సర్పంచ్ ఫయాజ్, కాలేజ్ కమిటీ చైర్మన్ అంజి, ప్రభువర్ధన్, దివాన్ వలి ,మౌలా, రమేష్ ,శ్రీధర్, గంగరాజు, గంగాధర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ రెవెన్యూ డివిజన్ నందు 1 -1-2023 నాటికి 18 సంవత్సరాల పూర్తి అయిన వారు ఈనెల 8వ తేదీ లోపల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేసుకోవాలని, అలాగే ఈనెల 3వ తేదీ మరియు ,4వ తేదీ ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు అధికారులు పనిచేస్తారని, అలాగే వాలంటీర్లు కూడా ఇంటింటికి వెళ్లి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నారని, ఓటరు నమోదుకు ఎస్ఎస్సి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు నివాస పత్రము కుటుంబ సభ్యులకు ఓటర్ నమోదు పత్రము మొబైల్ నెంబరు ఫోటో, ఇవ్వాలని, కావున అందరు తప్పక ఓటు నమోదు చేసుకోవలసిన బాధ్యత ఉన్నదని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ తెలిపారు.

భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ ఇక్బాల్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని 35 వార్డులో 29 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ, సిసి రోడ్లు కు నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అట్టహాసంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో డ్రైనేజీ అదేవిధంగా సిసి రోడ్లకు మొదట ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మున్సిపల్ చైర్పర్సన్ ఇంద్రజ, వార్డు కౌన్సిలర్ మద్దన జయరాములు, వైసీపీ నాయకుడు రామకృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ జబీఉల్లా, కౌన్సిలర్లు మారుతి రెడ్డి, అయూబ్, గిరీష్, మల్లికార్జున గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, నాగేంద్రమ్మ, కో-ఆప్షన్ రహమాత్ తోపాటు వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక కార్యక్రమం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని ఆర్డిటి ఫీల్డ్ ఆఫీసు నందు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మారుతి వికలాంగుల మండల సమైక్య నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్డిటి అధికారులు పాల్గొంటారు. కావున మండలంలోని విభిన్న ప్రతిభావంతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇదేం ఖర్మం - మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-అమడగూరు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆమడగూరు మండలం తుమ్మల పంచాయతీలోని పలు గ్రామాలలో లాంఛనంగా ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి అని కార్యక్రమం ప్రారంభించి స్వయంగా తానే ప్రతి ఇంటికి తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. వై.కా.పా. నాలుగేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై క్షేత్ర స్థాయిలో ప్రజల వద్ద నేరుగా వారి కష్టాలను తెలుసుకోవడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పల్లె తెలిపారు. అనంతరం గ్రామాలలోని ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతులు పట్టిన మహిళలు, పూలమాలలతో గ్రామంలోకి స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, వడ్డెర మండల అధ్యక్షుడు క్రిష్టప్ప, రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఎల్ఐసి నర్సింహులు, రమణ, బాలకృష్ణ, రామాంజులు నాయుడు, డి కృష్ణారెడ్డి చీకరేవులపల్లి, డాక్టర్ రవికుమార్, దొడ్డ నరసింహమూర్తి, కృష్ణమూర్తి, రామ్ లాల్, కాలే నాయక్, ఒంటరి ఆదినారాయణ రెడ్డి, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగాన్ని నిర్మూలించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగాన్ని నిర్మూలించాలని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐ వైఫ్ జిల్లా అధ్యక్షుడు రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోనికి రాకమురుపు ఒక్కసారి అవకాశం ఇవ్వండి... అన్న మాటతో రాష్ట్రంలోనే నిరుద్యోగము లేకుండా చేస్తామన్న మాటలు ఏమయ్యాయి? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ కాస్త డువ్ క్యాలెండర్ గా మార్చి, అరకో రా ఉద్యోగాలు ఉన్నటువంటి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగులకు ఉద్యోగం చేయాలన్న ఆసక్తి కోల్పోయే విధంగా ఇవాళ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు విడుదల విషయంలో విఫలం చెందడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి నిరుద్యోగుల గోడు పట్టించుకుని చదివిన చదువుకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థి, నిరుద్యోగులు, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల పార్టీలు అన్నింటిని చైతన్యవంతం చేసి, మీ యొక్క క్యాంపస్లను ముట్టడించడానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కిషోర్, వినయ్, రాము, నవీన్, ఉపేంద్ర, రాజీవ్, అశోక్, కృష్ణ, నందా, రమేష్, సాయికుమార్, కిరణ్, ప్రవీణ్, విజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నాడు శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులతో రోగులకు సహాయకులకు దాదాపు 380 మందికి భోజన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కన్వీనర్ నామ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి తులసమ్మ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ పద్మలత తో పాటు వైద్య బృందంచే ఈ భోజన పంపిణీ చేయడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. తదుపరి సూపర్డెంట్ పద్మలత మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి ప్రభుత్వ రోగులకు సహాయకులకు చేస్తున్న సేవలు మరువరానివని, వారికి మేము ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. ఎక్కడ లేనటువంటి ఈ కార్యక్రమం సత్యసాయి సేవా సమితి నిర్వహించడం నిజంగా నాకెంతో సంతోషాన్ని కలిగించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.